రైలొస్తేనే బడులకు టీచర్లు..

ఓదెల, సెప్టెంబర్ 11: వివిధ ప్రాంతాల నుంచి విధులకు హాజరయ్యే ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదనే విషయం తెలిసిందే. కానీ ఓదెల మండల కేంద్రంలో ని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు స్కూలుకు రావాలంటే రైలు రావాల్సిందే. రైల్లు వస్తేనే కొందరు ఉపాధ్యాయులు బడులకు వస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల సమయాన్ని అరగంట ముందుకు జరిపి పని వేళలను నిర్ణయించారు. హైస్కూళ్లు గతంలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కాగా, ప్రస్తుతం 9గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 ముగుస్తున్నాయి. ఓదెల మండల కేంద్రంలోని పాఠశాలల ఉపాధ్యాయులు ఎక్కువ శాతం హన్మకొండ, జమ్మికుంట నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఉదయం సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్‌కు నడిచే ఇంటర్ సిటీ రైలులో ఉపాధ్యాయులు వస్తుంటారు. ఈ రైలు వారంలో దాదాపు ఎక్కువ సార్లు ఉదయం 9గంటల తర్వాతే వస్తూ ఉంటుంది. దీంతో ఉపాధ్యాయులు ఉదయం ప్రార్థనకు కూడా హాజరు కావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బుధవారం ఇంటర్ సిటీ రైలు ఓదెలకు 9.21 గంటలకు వచ్చింది. వీరు రైలు దిగి పాఠశాలలకు వెళ్లే సరికి మరో 15 నిమిషాలు పడుతుంది. ఇలా ప్రతి రోజు ఒక పీరియడ్ ముగిసిన తర్వాత ఉపాధ్యాయులు విధులకు హాజరవుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. రైలు వస్తేనే ఇక్కడ తరగతులు కొనసాగుతున్నాయని, దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

జ్యోతినగర్, సెప్టెంబర్ 11: ఎన్టీపీసీ పట్టణ పరిధి రెండో డివిజన్ పీకే రామయ్యకాలనీలో ఆటోలో తరలిస్తున్న మూడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పెద్దపల్లి పుడ్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్‌రావు బుధవారం పట్టుకున్నారు. మంచిర్యాల జిల్లాకు చెందిన మహ్మద్ సోహెల్ పీడీఎస్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు వివరించారు. పంచనామా చేసి కేసు విచారణ కోసం నిందితుడిని పుడ్ ఇన్‌స్పెక్టర్ ఎన్టీపీసీ పోలీసులకు అప్పగించారు.

14న అథ్లెటిక్స్ పోటీలు

జ్యోతినగర్, సెప్టెంబర్ 11: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14న ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో జిల్లా సాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము గట్టయ్య తెలిపారు. అండర్-14,16,18, 20 విభాగాల్లో బాలబాలికలకు లాంగ్ జంప్, షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో పోటీలు ఉంటాయని వివరించారు. ఆసక్తిగల వారు వయసు ధ్రువీకరణ పత్రం లేదా పదో తరగతి మెమోతో క్రీడా ప్రాంగణంలో హాజరుకావాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOTS FOR SALE

★Hyd. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు ఫర్ సేల్... మీ పిల్లల బంగారు భవిష్యత్తు... శ్రీశైలం హైవే. Cont: 8008091512.
NT-332647

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రామగుండం కౌన్సిల్ సమావేశం రసాభాస

- నిరసనలతో అట్టుడికిన కార్యాలయం
- ఆర్ఎఫ్‌సీఎల్ బారి నుంచి కాపాడాలంటూ మహిళా కార్పొరేటర్ల నినాదాలు
- చివరకు దిగ్బంధనం మధ్య కొనసాగిన సభ

కౌన్సిల్ సమావేశంలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు

కోల్‌సిటీ, సెప్టెంబర్ 11: నిరసనలు...నినాదాలు...నిలదీతల మధ్య రామగుండం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. మహిళా కార్పొరేటర్ల ఆవేదనలతో అట్టుడికింది. ఒక పద్దు, పద్ధతి లేకుండా కౌన్సిల్ సమావేశం నిర్వహించడం ఎక్కడా చూడలేదని మహిళా కార్పొరేటర్లు ఆరోపించారు. ఆర్ఎఫ్‌సీఎల్ బారి నుంచి ప్రజలను కాపాడాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. గత సీఎం కేసీఆర్ హయాంలోనే టీయూఎఫ్ఐడీసీ ద్వారా రామగుండంకు వచ్చిన రూ.వంద కోట్లను తామే తెచ్చామని చాటింపు వేసుకోడం తప్పితే.. ఈ ఎమ్మెల్యే పైసా తీసుకురాలేదన్నారు. కాంగ్రెస్ పాలనతో తాము ప్రజల మధ్యలోకి వెళ్లలేకపోతున్నామంటూ ఏకరువు పెట్టారు. బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన 15వ సర్వసభ్య సమావేశంలో మేయర్ అనిల్ కుమార్ మాట్లడారు. ఇటీవల డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేసిన పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. సుమారు రూ.8వేల కోట్ల అంచనా వ్యయంతో రామగుండంకు 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టు మంజూరు చేసిన సీఎం, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేకు కౌన్సిల్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల విషపూరిత రసాయనాలు వదిలిన ఆర్ఎఫ్‌సీఎల్‌పై చర్యలు తీసుకునేలా తీర్మానం చేయాలని సభ్యులు పోడియంను చుట్టు ముట్టి నినదించారు. ఈవిషయమై స్థానిక ఎమ్మెల్యే ఆర్ఎఫ్‌సీఎల్‌ను హెచ్చరించారని సర్దిచెప్పారు. దాంతో గందరగోళం నెలకొనగా 15 నిమిషాలు సభను వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభం కాగానే ఆర్ఎఫ్‌సీఎల్ అంశంతో సహా 23 అంశాలతో అజెండాను ప్రవేశ పెట్టారు. కొన్ని అంశాలపై సభ్యులు అభ్యంతరం తెలిపి మిగతా వాటికి ఆమోదం తెలిపారు. పారిశుధ్య కార్మికుల సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలని పట్టుబట్టగా అందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఫుట్‌పాత్‌లు, రోడ్లపై అక్రమ నిర్మాణాలను తొలగించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ముచ్చెమటలు పట్టించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు...

ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి ప్రజలను కాపాడాలంటూ డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, కార్పొరేటర్లు బొడ్డు రజిత, రాకం లత, నగునూరి సుమలత, అంజలీదేవి, తస్నీం భాను, గాదం విజయ, కల్వచర్ల కృష్ణవేణి, పాముకుంట్ల భాస్కర్, అడ్డాల గట్టయ్య, కుమ్మరి శ్రీనివాస్, పెంట రాజేశ్, ఐత శివ తదితరులు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఆర్ఎఫ్‌సీఎల్ బారి నుంచి ప్రజలను కాపాడాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కళ్లు తెరవాలంటూ నినదించారు. ప్రతి డివిజన్‌లో పారిశుధ్యం, వీధి లైట్లు, రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని, అమృత్ నిధుల లెక్కలు ఎవరికీ చెప్పడం లేదనీ, నాడు మంత్రి కేటీఆర్ రామగుండంకు రూ.వంద కోట్లు ఇస్తే అవే నిధులతో సంబరాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే కొత్తగా నిధులు తెచ్చిందేమి లేదని, ప్రజా సమస్యలపై కార్యాలయానికి ఫోన్ చేస్తే కనీసం బీఆర్ఎస్ కార్పొరేటర్ల ఫోన్లకు ఎందుకు స్పందించడం లేదని అధికారులను ప్రశ్నించారు.ఎవరు సమాధానం చెబుతారని మేయర్ ను ప్రశ్నించారు. సభ మధ్యలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు బయటకు వచ్చి లోపల టీలు, సమోసాలు ఆరగిస్తూ తమను ప్రజా సమస్యలను అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. తిరిగి బీఆర్ఎస్ కార్పొరేటర్లు లోపలికి వెళ్లగానే రెండు వైపులా గడియలు బిగించి దిగ్బంధనం మధ్య సభ కొనసాగించారు. కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, అధికారులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఇచ్చింది కేటీఆర్... ఫోజులేమో వీళ్లవా?

టీయూఎఫ్ఐడీసీ ద్వారా నాడు కేటీఆర్ రామగుండంకు రూ.వంద కోట్లు కేటాయిస్తే.. ఫోజులేమో వీళ్లవా.. పోనీ ఆ నిధులతో ఏమైనా అభివృద్ధి చేస్తున్నారా అంటే అదీ లేదు. మా డివిజన్‌లో లైట్లు, రోడ్లు లేవంటే పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వం ప్రతి డివిజన్‌కు రూ.80లక్షలు కేటాయించాలని చెబితే..ఈ ఎమ్మెల్యే, మేయర్ మాత్రం ఎక్కడో మూలన శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారు. అప్పటి ప్రతిపాదనల మేరకే డివిజన్లకు నిధులు కేటాయించాలి. అభివృద్ధి చేయాలన్న ఆలోచన వీరికి లేదు. ఆ నిధులను ఏలా దుర్వినియోగం చేయాలన్న ఆలోచన తప్ప మరేం లేదు. అదే జరిగితే చూస్తూ ఊరుకోము. కొత్తగా నిధులు తేవడం చేతగాదు.. ఉన్న నిధులతో అన్ని డివిజన్లలో పారదర్శకంగా అభివృద్ధి పనులు జరగాలి.

కౌశిక లత, 22వ డివిజన్ కార్పొరేటర్

ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటా..

నాడు కేసీఆర్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చినందుకు నాపై కక్షగట్టి మా డివిజన్‌ను పట్టించుకోవడం లేదు. డివిజన్‌లో సమస్యలను చూసి ప్రజల మధ్యలోకి వెళ్లలేకపోతున్న. ఇదేమిటని అడిగితే ఇక్కడ మేయర్, ఎమ్మెల్యే ఎవరూ పట్టించుకోవడం లేదు. నా డివిజన్‌కు నిధులు ఇవ్వకుంటే ఇదే కార్యాలయం ఎదుట పెట్రోలు పోసుకొని ఆత్మహత్య చేసుకుంటా. ఇప్పుడు గాక పోయినా మరెప్పుడైనా నాకేమైనా జరిగిందంటే అందుకు వీరే బాధ్యత వహించాలి.

గాదం విజయ, 41వ డివిజన్ కార్పొరేటర్

బురదలో కూర్చొని నిరసన తెలిపిన

నేను ఆడదాన్ని.. బురదలో కూర్చొని నిరసన తెలిపే పరిస్థితి ఉందంటే దురదృష్టకరమే. మా డివిజన్‌పై కావాలనే కక్ష గట్టి ఎలాంటి అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వ డం లేదు. రోడ్లు శిథిలావస్థలో ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కార్పొరేటర్లంటే లెక్కలేకుండా పోతున్నది. ప్రజా సమస్యలపై గొంతు చించుకుంటున్నా పట్టించుకునే నాథుడే లేడు. డీజిల్ కుంభకోణం జరుగుతుందని చెప్పినా పెడ చెవిన పెడుతున్నారంటే అర్థం ఏమిటి..? ఇంత అసమర్థతమైన పాలన ఎక్కడా చూడలేదు.

నగునూరి సుమలత, 25వ డివిజన్ కార్పొరేటర్

ప్రజల ప్రాణాలకు ముప్పు

ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి ప్రమాదకర రసాయనాలతో మా డివిజన్‌లో ప్రజల ప్రాణాల మీదకు వచ్చినా పట్టించుకోవడం లేదు. సభలో తీర్మానం చేసి ఆర్ఎఫ్‌సీఎల్‌కు నోటీసులు పంపించాలి. లేదంటే ఆర్ఎఫ్‌సీఎల్‌ను ముట్టడించి ఉత్పత్తిని అడ్డుకుంటాం. రాత్రి వేళలో విషపూరిత రసాయనాలను మురికి కాలువలకు పంపిస్తున్నారు. దీనితో మా డివిజన్ ఒక్కటే గాకుండా చుట్టు పక్కల డివిజన్లలో కూడా ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.

బొడ్డు రజిత రవీందర్, 12వ డివిజన్ కార్పొరేటర్

ఉత్తమ ఉపాధ్యాయుడికి సత్కారం

కోల్‌సిటీ, సెప్టెంబర్ 11: రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు గడ్డం జగదీశ్వర్‌కు గురుదేవో భవ -2024 ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో సత్కరించారు. మార్కండేయ కాలనీలోని స్నేహ సాహితీ గ్రంథాలయంలో నేషనల్ యూత్ ప్రాజెక్టు రాష్ట్ర కన్వీనర్ కే యాదవ రాజ్ ఆధ్వర్యంలో జగదీశ్వర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది అమరేందర్ రావు, విశ్వభారతి విద్యా సంస్థల అధినేత అరుకాల రామచంద్రారెడ్డి, స్నేహ సాహితీ గ్రంథాలయ వ్యవస్థాపకులు ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

మట్టి నమూనా పరీక్షలపై శిక్షణ

జ్యోతినగర్, సెప్టెంబర్ 11: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని కేంద్రీయ విద్యాలయంలో బుధవారం వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ, మట్టి నమూనాల పరీక్షలపై శిక్షణ ఇచ్చారు. మట్టి నమునాల సేకరణతో నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. మట్టి నమునాల పరీక్షను ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఇక్కడ ఏడీఏ ఎం శ్రీనాథ్, కేవీకే శాస్త్రవేత్త కిరణ్, రామగుండం ఏవో కే ప్రకాష్, ఏఈవో ప్రత్యూష, కేవీ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సూర్యకుమారి, పద్మ, కావ్య, విద్యార్థులు ఉన్నారు.

ఇన్‌చార్జి డీఈవోగా జనార్దన్ రావు

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 11: జిల్లా విద్యాశాఖాధికారి డీ మాధవి దీర్ఘకాలిక సెలవు తీసు కున్నందున, కరీంనగర్ డీఈవో జనార్దన్ రావుకు పెద్దపల్లి ఇన్ చార్జిగా రాష్ట్ర విద్యాశాఖ బాధ్యతలు అప్పగిం చింది. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాశాఖా కార్యాలయంలో జనార్ధన్‌రావు ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయనకు పలువురు విద్యాశాఖాధికారులు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

అదనపు కలెక్టర్‌కు వినతి...

పెద్దపల్లి, సెప్టెంబర్11: పెద్దపల్లి సుభాష్‌నగర్‌లో డ్రైనేజీపై వేసిన సీసీ రోడ్డును తొలగించాలని కోరుతూ దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం అదనపు కలెక్టర్ అరుణ శ్రీకి బుధవారం వినతి పత్రం అందజేశారు. సుభాష్‌నగర్‌లోని డ్రైనేజీపై వేసిన రోడ్డుతో వర్షం కురిసిప్పుడు వరద కమాన్ - జెండా చౌరస్తా రోడ్డుపై ప్రవహిస్తున్నదని, పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కైలాసం తెలిపారు. ఇక్కడ అంబాల నరేశ్, కే కరుణాకర్ ఉన్నారు.

సమావేశం

కమాన్‌పూర్, సెప్టెంబర్ 11: కమాన్‌పూర్ మండల మండల పరిషత్ కార్యాలయంలో మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లతో డీపీవో వీరబుచ్చయ్య బుధవారం సమావేశం నిర్వహించారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, తదితర అంశాలపై చర్చించారు. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో లలిత, ఎంపీవో భాస్కర్, కార్యదర్శులు, కారోబార్లు పాల్గొన్నారు.

ఇసుక అక్రమిస్తే చర్యలు

కమాన్‌పూర్, సెప్టెంబర్ 11: జిల్లాలో ఎక్కడైనా ఇసుక క్వారీల నుంచి ట్రాక్టర్, లారీల ద్వారా అక్రమంగా రవాణా చేసినట్లైతే చర్యలు తీసుకుంటామని జిల్లా మైనింగ్ ఏడీ శ్రీనివాస్ అన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని బుదవారం కమాన్‌పూర్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఇప్పటికైన ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారు తమ పద్ధతి మార్చుకోవాలన్నారు.

19న జీఎం ఆఫీస్ ఎదుట ధర్నా

రామగిరి, సెప్టెంబర్ 11: ఆర్జీ-3 జీఎం కార్యాలయం ఎదుట ఈనెల 19న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న పిలుపునిచ్చారు. ఈమేరకు ఆర్జీ-3 సివిల్ విభాగంలో బుధవారం కాంట్రాక్ట్ కార్మికులతో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. తబ సమస్యలు పరిష్కరించాలని 19న ఆర్జీ-3 జీఎం కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు రమేశ్, మల్లేశ్, శ్రీనివాస్, వెంకన్న, సత్తయ్య, బక్కయ్య, లక్ష్మీ, శ్రీనివాస్, బాపు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణకు కృషి చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, సెప్టెంబర్11: అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలని కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి నివాళులర్పించారు. అటవీ శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా అటవీశాఖ సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి చిక్కుళ్ల శివయ్య, అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్లు నాగయ్య, రమేశ్, సెక్షన్, బీట్ ఆఫీసర్లు, అధికారులు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాస్, అధికారులు

పర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 11: గణపతి నిమజ్జనంలో శోభాయాత్ర, ట్రాఫిక్ రూట్ ఏర్పాట్లపై గోదావరిఖని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సీపీ ఎం శ్రీనివాస్ పరిశీలన చేశారు. గోదావరి వంతెనపై జరిగే నిమజ్జనంపై పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, తాగునీటి వసతి, గజ ఈతగాళ్లు, లైటింగ్, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. వాహనాల రూట్, ట్రాఫిక్ మళ్లింపు ప్రాంతాలను పరిశీలించారు. అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నిమజ్జనానికి సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంతో కట్టుదిట్టమైన భద్రత చర్యలతో నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, గోదావరిఖని, జైపూర్ ఏసీపీలు రమేశ్, వెంకటేశ్వర్లు, వన్‌టౌన్, టూటౌన్ సీఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రసాద్‌రావు, శ్రీరాంపూర్ సీఐ మోహన్, రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేంద్ర ప్రసాద్, సింగరేణి, మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

శోభాయాత్రను ప్రారంభించిన సీపీ

రామగుండం పోలీసు కమిషనరేట్ హెడ్‌క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన గణపతి ఐదో రోజు నిమజ్జనానికి బయలుదేరగా రామగుండం సీపీ శోభాయాత్రను ప్రారంభించారు. ముందుగా వినాయకునికి సీపీ ప్రత్యేక పూజలు చేశారు. తబితా ఆశ్రమం, ఎండీహెచ్‌డబ్ల్యూఎస్, బాలల సంరక్షణ ఆశ్రమాల్లోని పిల్లలకు అన్నదానం చేశారు. చిన్నారులతో కలిసి సీపీ భోజనం చేశారు.

'పది'లో మెరుగైన ఉతీర్ణత సాధించాలి

పెద్దపల్లి, సెప్టెంబర్ 11: జిల్లాలోని గురుకుల పాఠశాలల పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల ఫలితాల్లో 8జీపీఏ పైగా సాధించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బుధవారం జిల్లాలోని ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. హాస్టళ్లలో నైట్ డ్యూటీకి వచ్చే ఉపాధ్యాయులు తప్పనిసరిగా రాత్రిపూట అక్కడే విధులు నిర్వహించాలని, హాస్టల్ వార్డెన్లు 24 గంటల పాటు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నాగైలేశ్వర్, జిల్లా గురుకుల అధికారి జనార్దన్, జీసీడీవో కవిత, గురుకుల పాఠశాల ప్రిన్సిపాళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్ కార్యాలయం తనిఖీ

ధర్మారం,సెప్టెంబర్11: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని బుధవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ బుధవారం తనిఖీ చేశారు. తహసీల్దార్ ఆరిఫొద్దీన్, సిబ్బందితో సమావేశమయ్యారు. ధరణి పెండింగ్ ఫైల్స్, ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇక్కడ నాయబ్ తహసీల్దార్ ఉదయ్ కుమార్, ఆర్ఐలు వరలక్ష్మి, స్వరూప ఉన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 11: ఎల్‌బీనగర్‌కు చెందిన జక్కిని రాజశేఖర్(55) ఆగస్టు 20 నుంచి కనిపించడం లేదని అతని కుటుంబ సభ్యులు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. వ్యాపారంలో నష్టం, ఆర్థిక ఇబ్బందుల తో ఇంటి నుంచి వెళ్లిన రాజశేఖర్ ఆచూకీ లభించకపోవడంతో కేసునమోదు చేశామని పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు 8712656516కు ఫోన్ చేయాలని వన్‌టౌన్ సీఐ పేర్కొన్నారు.

ఆవులను తరలిస్తున్న ముగ్గురిపై కేసు

ధర్మారం,సెప్టెంబర్11: ధర్మారం నుంచి పెద్దపల్లికి తరలిస్తున్న అక్రమంగా తరలిస్తున్న ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆవులను వాహనంలో అక్రమంగా తరలిస్తున్నారని పోలీసులకు మంగళవారం రాత్రి సమాచారం అందింది. దొంగతుర్తి వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా టాటా ఏస్ వాహనంలో మూడు ఆవులు, దూడ ఉన్నట్లు గుర్తించారు. వలి మొహమ్మద్, ఎస్కే అన్వర్ వాటిని పెద్దపల్లికి తరలిస్తున్నట్లు అంగీకరించారు. వారితో పాటు డ్రైవర్ ఎండీ హసన్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్‌పై సమీక్ష

యైటింక్లయిన్ కాలనీ,సెప్టెంబర్ 11: ఈనెల 16 నుంచి 30 వరకు, అక్టోబర్ 2 నుంచి 31 వరకు స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి సంబంధించి విధి విధానాలు, చేయాల్సిన పనులపై ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయాల్లో శుభ్రత, సుందరీకరణ, చెత్తను గుర్తించి పడేయడం, సరైన పద్ధతిలో రికార్డులను భద్రపర్చడం, తదితర అంశాలపై చర్చించి సూచనలు చేశారు. కార్యక్రమంలో పీవో మధుసూదన్, ఎస్‌వోటు జీఎం సంతోష్‌కుమార్, ఇంజినీర్ నరసింహారావు, డీజీఎం రాజేంద్రప్రసాద్, ఎర్రన్న, ధనుంజయ, సుజన్‌మెహ్రా, పర్యావరణ అధికారి సురేశ్ బాబు, సర్వే అధికారి దేశాయి, సూపరింటెండెంట్ మహిపాల్, ఎస్ఈ సమ్మయ్య, వకీల్‌పల్లి మేనేజర్ రవికిరణ్ పాల్గొన్నారు.

మహిళా కార్మికులకు మెడికల్ టెస్టులు లిపివేయాలి

గోదావరిఖని, సెప్టెంబర్ 11: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మహిళా కార్మికులు మెడికల్ టెస్ట్‌లతో ఇబ్బందులకు గురవుతున్నా దృష్ట్యా వెంటనే నిలిపివేయాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేశ్ డిమాండ్ చేశారు. సింగరేణి దవాఖానలో చేపడుతున్న మెడికల్ పరీక్షతో మహిళా కార్మికులు చెప్పుకోలేని విధంగా యాజమాన్యం నిర్బంధంగా పరీక్షలు కొనసాగిస్తుందన్నారు.

నిధులు కేటాయించాలని సీఎంకు వినతి

సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే విజయరమణారావు, విప్ అడ్లూరి

పెద్దపల్లి, సెప్టెంబర్11(నమస్తే తెలంగాణ): పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎంను ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిశారు. పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇక్కడ ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కరీంనగర్ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఉన్నారు.

పవర్‌ప్లాంట్ నిర్మాణానికి సహకరించాలి

గోదావరిఖని, సెప్టెంబర్ 11: రామగుండంలో ఏర్పాటు చేయనున్న 800మెగావాట్ల పవర్ ప్లాంటు నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సీఎం పర్సనల్ సెక్రటరీ మాణిక్ రాజ్ కన్నన్‌ను కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయ